REGD. No. RNL 18 ESTD 1930 7.6.1991 శుక్రవారం రూ. 1.50 పై

# జమీన్ రైతు

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్-నెల్లూరు
ఫోన్ : 23649

సంపుటి: 62 సంచిక: 28 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్ర ప్రసాద్

### చెన్నారెడ్డి ఇంట్లో సందడి

# ఎన్నికల తర్వాత అసమ్మతి కుంపటి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి కుర్చీక్రింద గోతులు త్రవ్వడానికి, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పారపలుగు చేతపట్టుకొని సిద్ధంగావున్నాడని విశ్వసనీయ సమాచారం. పదవి ఊడినప్పటినుంచి, పెదవి విప్పకుండా భగవాన్ సత్యసాయి నామస్మరణతో కాలక్షేపం చేస్తుండిన డాక్టర్ చెన్నారెడ్డి గారు, రాజీవ్ హత్యవార్త వినగానే క్రియాశీల రాజకీయాలలోకి అమాంతం ఎగిరి దూకారు. మద్రాసునుంచి రాజీవ్ భౌతిక కాయం బయల్దేరేముందే - చెన్నారెడ్డి ఎక్కిన విమానం ఢిల్లీలో వాలింది. వారం రోజులపాటు అక్కడే తిష్టవేసి, జాతీయ రాజకీయ పరిణామాలను బహుజాగ్రత్తగా అధ్యయనంచేసి తిరిగివచ్చారు. హైదరాబాద్ చేరగానే శ్రీ పి. వి. నరసింహారావును సమర్థిస్తూ ఒక ప్రకటన చేశారు. నిజానికి రాజకీయాలలో శ్రీ పి. వి. పొడే గిట్టనివ్యక్తి డాక్టర్ చెన్నారెడ్డి; కాని, అవసరం అయినచోట ఆ ప్రకటన చేయించింది.

ముఖ్యమంత్రిగా వర్గ జలం ఏకగ్రీవుకు గురై, సిద్ధాంతం పాలనలో పార్టీని అస్తవ్యస్తంచేసి, తెరమరుగై పోయిన వ్యక్తి జాతీయ రాజకీయాల ముసుగులో రంగప్రవేశం చేయడం విడ్డూరమైన విషయం. పార్లమెంట్ ఎన్నికలలో తన స్వంత నియోజకవర్గంలోకూడా ప్రచారానికివెళ్ళని పెద్దమనిషి, రాజీవ్ హత్యతో ఉత్సాహం కొనితెచ్చుకొని పనిచేస్తున్నారు.

డాక్టర్‌సాబ్ పునరాగమనం ఆయన వర్గీయులకూ ఎక్కడలేని ఉత్సాహం తెచ్చిపెట్టింది. అనుచరగణమంతా ఇప్పుడు తార్నాక చేరుకుంటున్నారు. రాజకీయ చర్చలు, తంత్రవ్యూహాలకు ఆలోచనలు సాగుతున్నాయి. నిన్న మొన్నటిదాకా చడీచప్పుడు లేకుండా వుండిన చెన్నారెడ్డి ఇల్లు, ఇప్పుడు ఎంతో సందడిగా కనిపిస్తోంది. మాజీ మంత్రులు శ్రీ కె రోశయ్య, శ్రీ హరిరామజోగయ్య, శ్రీ షబ్బీర్ అలి, ప్రస్తుత మంత్రి శ్రీ చిత్తరంజన్‌దాస్ అమిత హుషారుగా కన్పిస్తున్నారు. రాజధానికి

> **హైదరాబాదు**
> **వార్తా కథనం**

రాజీవ్ అస్థికలు తెచ్చినరోజు, చెన్నారెడ్డి కూడా విమానాశ్రయానికి వచ్చారు. కుడి ఎడమల ఆయన కుమారులు కూడా వున్నారు.

జాతీయస్థాయి రాజకీయాలు, రాష్ట్రంలో జనార్దనరెడ్డి ప్రభుత్వంపట్ల అసమ్మతిని పెంచుకోడానికి చెన్నారెడ్డిగారు తార్నాకలో ఒక రహస్య సమావేశం ఏర్పాటు చేశారు. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు సుమారు 10 మంది ఈ సమావేశానికి హాజరైనారట. ఎన్నికలు ముగియగానే జనార్దనరెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగురవేయాలని, ఈలోగా ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకోవాలని ఆ సమావేశంలో నిర్ణయించినట్లు విశ్వసనీయవార్త.

జనార్దనరెడ్డిగారితో సన్నిహితంగా వున్న మరొక రాష్ట్రనాయకుడు సైతం ఎన్నికలతర్వాత తనవైఖరి పునరాలోచించుకోవాలనే ధోరణిలో వున్నట్లు చెప్తున్నారు.

పరిపాలనాదక్షతలో, రాజకీయ చతురతలో అసామాన్య ప్రతిభాపాటవాలు ప్రదర్శించి, ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడుపుతున్నప్పటికీ, ఎమ్మెల్యేల గొంతెమ్మకోర్కెలు తీర్చడానికి నిరాకరించడంవల్లనే ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిపట్ల ఈ అసమ్మతి కుంపటి రాజుకుంటున్నది. అధికారులకు ఇచ్చే విలువ తమకివ్వడంలేదన్నది ఇటు ఎమ్మెల్యేలు, అటు మంత్రులు కలిసి చేస్తున్న ప్రధాన ఆరోపణ. చెన్నారెడ్డి హయాంలో ట్రాన్స్‌ఫర్లు, ఇస్టింగ్‌లు, పోస్టింగ్‌లద్వారా ఆర్జనకలవాటుపడిన కొందరు శాసన సభ్యులకు ఈపరిస్థితి మింగుడుపడడంలేదు. మంత్రివర్గ విస్తరణ నిరవధికంగా వాయిదాపడడం సైతం పదవులాశిస్తుండిన ఎమ్మెల్యేలకు నిరాశకు కారణం. ఈ పరిస్థితులలో చెన్నారెడ్డి అండ దొరకడంతో వారు బహిరంగంగా నోరు విప్పుతున్నారు.

ఎన్నికలతర్వాత కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ స్వరూప స్వభావాలనుబట్టి రాష్ట్రంలో అసమ్మతీయుల కార్యకలాపాలు ఆధారపడివుంటాయి. రాజీవ్‌గాంధీ మరణంతో 'అధిష్ఠానవర్గం' అస్థిత్వమే

—కొరవ 10 పేజీలో

Ested 1983 Phone : 26648

# Nellore Central School

**Rohini Nagar, Muthukur Road, Nellore-3.**
(Affiliated to Central Board of Sec. Education, NewDelhi
**Admissions open for JKG SKG & 1 to IV Classes**

**HOSTEL FACILITY AVAILABLE**

**Bus and Van Service available for Students residing in Nellore Town**

NOTE :

1) **JKG and SKG** Classes will function as usual in our **School at Gandhi Nagar** Behind Co-op. Central Bank, Nellore-524 001

2) For full particulars, please contact our School Office at **Gandhi Nagar, Nellore.**

**School Reopen ons 10-6 9.**

**K. S. RAO**
CORRESPONDENT

# పినాకినీ తీరం

**అంత త్యాగమా**

**అంటారా?**

మనసులోనిమాట తెలిసి చెప్పాలంటే నోటమాట రాకుండా పోతుంటుంది. ఎన్టీ రామారావుగారు హుసేన్‌సాగర్ ఒడ్డున చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష విరమించిన ఆ సందర్భంలో ఏకోశమైనా ఉన్నాయని అభిమానపడితే, నాలుగు వర్గాలనుండి పేరు పొందినవారిని కోరడంలో నా మనసులోని కోపతాపం — అవసరమైన వదులుకోవడం ఇష్టంగానే ప్రాణాలుపోయే వరకు ప్రాయోపవేశం చేస్తానన్నారు! ఎవరికైనా ఈ లక్షలాది ప్రజల నోట్లో నానే ఆ కథనంలో నేను చేరలేదు; అటువంటిది నేను మరోవిధంగా చెప్పాలనుకోను. తిరా ఆరోగ్యం చెడిపోతున్నా ఫ్లూయిడ్స్ ఏవీ ఎక్కించుకోవడం కాదు. సూదులు గుచ్చి పెంచేసుకొని, ఎక్కడోయి చైతన్యరథం ఎక్కి, దాని పైనవుండి వుపన్యాసాలిస్తూ తుదిరణ ఇంటికిచేరినవార్త విన్నతర్వాత నా తెలివి తక్కువతనాన్ని నేనే నిందించుకున్నాను!

. స్టీలర్ లావణ్య కూర్చున్నట్లుంది నేను ప్రాంతరాలాలలోని ఒక మిత్రుడితో అంటే, అయన నన్ను రాదనుకొని క్రింద చెక్క గట్టాడు. వచ్చేవాడికి సెక్యూరిటీ ఎందుకు అని ప్రశ్నించాడు. రామారావుగారి సహా ఎక్కడ కూడా అవకాశం వస్తే దక్కించుకోవాలని తహతహలాడే దేనికి తెలియదా అనిపించింది. కాని ఆయన అభిప్రాయమే అక్షరాలా సరైనది అని ఇప్పుడు అనుకుంటున్నాను.

అమరణనిరాహారదీక్షకు రాకపోకలరద్దీ ఎక్కువగావుండే హుసేన్‌సాగర్ ఒడ్డున కట్ట ఎందుకు ఎంచుకున్నారు? రంగు కాషాయమైనా పవిత్రమైన ధోవతి, లాల్చీ ధరించేవారు. బంగి తుండుగుడ్డకు మారవలసిన అవసరం ఏమొచ్చింది? ప్రాణే నీటికైనా లేక మరేదైనా పానీయం కాకుండా లాభదాయకం ఎందుకు అయినదు కావడానికి ఉంచదర్చం ఎందుకు? మాట మానేసి దీక్షించిన ప్రాసే ప్రహసనంఏమిటి? అద వారికి కుంకుమభరిణలు పంట్లు, మగ . రికి బూడిద పరిసాదాలెందుకు? సూర్య ధర్మదర్శిసాక్షిగా అన్నప్పుడు వేదికెక్కి పొందలేని దర్శనిపీఠ ఎందుకు? స్వామి వారిని భక్తులకోలిచినట్లు అయిపోయినట్టూ స్వయంగా కరిణార వహారా ఎందుకు? ప్రత్యేకమైన ప్రచారం చేసుకున్న "విప్లవ్ సన్యాసి" కాలంచేయగా మరోవేషంలో అమాయక ప్రజల కళ్లలో దుమ్ముకొట్టడానికి ఆడిన సరికొత్త నాటకం కాకుంటే మరేమిటి? అందువల్లనే వున్న ఆ కాస్త గౌరవాన్నికూడా పోగొట్టుకున్నారు, నవ్వులపాలైనారు!

మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు వుత్తర్వులను గౌరవించి ఆహారం తీసుకోవడానికి అంగీకరించినట్లు, డాక్టర్లమీద దయదలచి వారి కోర్కెను మన్నించినట్లు రామారావు గారు చెప్పారు. కోర్టులెవరు, న్యాయమూర్తులెవరు నా మీద తీర్పుచెప్పడానికి అని గతంలో అనేకసార్లు అత్యంత ధిక్కారంగామాట్లాడినరామారావు ఈనాడు వున్నట్లుండి మేజిస్ట్రేటు వుత్తర్వుకు తల ఒగ్గాడంటే నమ్మగలమా? తెగిందాకా లాగకుండా, ఆరోగ్యపరిస్థితి విషమించేవరకు తీవ్రించుకోకుండా, బెట్టుగా బయటపడుటకు మేజిస్ట్రేటు వుత్తర్వును ఒక వరప్రసాదంగా వుపయోగించుకున్నారు. అంతే!

దేశంకోసం, ప్రజలకోసం అందరూ ప్రాణత్యాగం చేయలేరు అందులో రామారావుగారి వంటి పిరికివాళ్ళు, స్వార్థపరులు అటువంటిదాన్ని కలలోకూడా వూహించలేరు. స్వాతంత్ర్యానంతరం అటువంటి అనుపమ త్యాగం ఆ గాంధీలకే చెల్లింది—మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ! ఆంధ్రరాష్ట్రంకోసం ఆత్మార్పణచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు వుండనేవున్నారు. ఇటువంటివారి సరసన వెయ్యేళ్ళు తపస్సుచేసినా రామారావుగారి వంటివారికి స్థానం లభిస్తుందా?

ఏపాపమూ ఎరుగక విపరీతంగా నష్టపోయినవారికి పరిహారం ఇప్పించవలసింది దుర్మార్గులను పట్టుకొని శిక్ష వేయాలనంటే, సుప్రీంకోర్టు కాకుండా ఏదైనా పెద్ద కోర్టువుంటే ఆ న్యాయమూర్తి చేత దర్యాప్తు జరిపించవలసిందే నంటూ ఏనిమిది గంటల లోపల ఇవి ఏవీ తనవల్లనైతే సాధ్యం కాదని రామారావుకు తెలియునా? తాను ముఖ్యమంత్రిగా వుండగా ఇంతకంటే ఘోరంగా జరిగిన విధ్వంసకాండ, మారణహోమాల సందర్భంలో తాను ఎంత తొందరగా చర్యలుతీసుకున్నది, ఎంత ఆర్తిగా సహాయం అందించింది . . . రాజీవ్‌గాంధీ హత్యతో బయట మొహం చూపించే పరిస్థితిలేదు. ఇల్లువదలి బయటకుపోతే ఇంటికి తిరిగివస్తామనే ఆశలేదు. ఈ వాతావరణం ఇట్లనే కొనసాగితే 16 తేది పోలింగులో తన అభ్యర్థులొక్కరికి డిపాజిట్ దక్కుతుందనే నమ్మకం లేదు. ప్రజలలో ప్రజ్వరిల్లిన ఆ కోపాగ్ని నుండి బయటపడాలి; రాజీవ్ ఆత్మార్పణతో కాంగ్రెస్‌పట్ల కలిగిన సానుభూతి పవనాలను తగ్గింపజేయాలి. ఈ విషమ పరిస్థితి నుండి బయటపడుటకు, మళ్ళీ చైతన్యరథంమీద బయలుదేరుటకు, ప్రజల ముందు నిలబడుటకు అవకాశం కల్పించుకోవాలి. వీటన్నిటికీ రామారావుగారి మేధస్సులో మెరిసిన వుపాయం— సర్వసంగ పరిత్యాగి వేషంలో అమరణ నిరాహార దీక్ష పేరుతో ఒక వేషం వేయడం, ఒక నాటకమాడడం! దీక్ష విరమించిన మూడవరోజు తెల్లవారే రామారావు ఎలక్షన్ ప్రచారానికి బయలుదేరడమే దీనికి నిదర్శనం.

దీక్ష ప్రేరణకు సొంతకారణాలుకూడా ఒకటిరెండు లేకపోలేదు. హైదరాబాదులోని ఆయన సినిమా హాళ్లు రెండు తగులబెట్టబడ్డాయి. అంతనష్టం జరిగితే ఆయనకేగాదు ఎవరికైనా కడుపుమండుతుంది! ఇరవైలకు జరిగినవష్టం అటుంచి, ఆహారంగా తనకు జరిగిన నష్టమూ ఆయనలో ఈ దీక్ష ఆలోచనకు కల్గించి వుండవచ్చు. తాను దానికి నష్టపరిహారం తీసుకోలేనని రామారావుగారు ప్రకటించారు. కాని అవి తన పేరుతో లేవు. ఎవరిపేరుతో వున్నాయో వారు ఇన్సూరెన్సుకు దరఖాస్తు చేసారట. పరిహారం అడిగినా, తీసుకున్నా వారుతీసుకుంటారు. అటువంటప్పుడు ఎన్ని ప్రతిజ్ఞలైనా చేయవచ్చు! విషయజ్ఞులు చెప్పడం ఈ రెంటిలో ఒక హాలుకు మొన్న 16 తేదితోటే ఇన్సూరెన్సు గడువు అయిపోయిందట. రెండవదానిని ఏటూపడగొట్టి ప్లాట్లు నిర్మించాలనే ఆలోచనలో వుండినారట. ఇంతలోగా రౌడీమూకల అకృత్యానికి గురైనాయనుకోండి!

రాజీవ్‌గాంధీ హత్యకు యావత్ ప్రపంచమే కన్నీరు పెడుతుంటే, ఆ విషాద పరిస్థితుల్లో రాజకీయ ప్రయోజనం కోసం నిరాహారదీక్షకు పూర్వపడమనేది రామారావు వంటి పాషాణహృదయుడు తప్ప మనసున్న ఏ మనిషీ ఆ పని చేయడు. రాజీవ్ హత్య ఆసరాగా విధ్వంసకర కృత్యాలకు పాల్పడడం ఎంత అమానుషమో, రామారావుగారు దీక్షకు పూనుకోవడమూ అంతే!

రామారావుగారు అంత సులభంగా ఎందుకు విరమించుకున్నారోగాని, దీక్ష విరమింపజేయడంలోమాత్రం ప్రభుత్వం చూపిన ప్రజ్ఞ, అనుసరించిన మార్గం అపూర్వం, అద్భుతం, అభినందనీయం. నిరాహారదీక్షలను విరమింపజేయడంలో కోర్టుసహాయాన్ని స్వీకరించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌దే అవుతుంది!

—కొరవ 10వ పేజీలో


వెంచిన చేపపిల్లలతోసహా

చేపల పాండ్లు లీజుకు

నెల్లూరు టౌన్, సౌత్‌రాజుపాలెంలో 22 ఎకరాల చేపల పాండ్లు, ఆరునెలల వయస్సుగల లక్ష చేప పిల్లలతోసహా లీజుకు ఇవ్వబడును. వివరాలకు:

ఫోన్ : మద్రాసు 429027, నెల్లూరు 24517


# ఉత్తరక్రియలు

నా ధర్మపత్ని

## నలమోలు సరోజినమ్మ

(టీచర్-ఆర్ ఎన్ ఆర్.ఎమ్. హైస్కూలు, నెల్లూరు)



**3-6-91 తేది సోమవారం స్వర్గస్తురాలైనది.**

**ఆమె ఆత్మకు భగవంతుని సన్నిధిలో**

**చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ—**

## పెద్ద కర్మ

**13-6-91 తేది గురువారం ఉదయం 10 గంటలకు**

**నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట సాలెవీధి డోర్ నం. 6/385**

**నా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాను**

నలమోలు గోపాలకృష్ణయ్య

సీనియర్ జర్నలిస్టు

కుమారులు — కోడళ్ళు : రాజేంద్రప్రసాద్-రాజేశ్వరి, దినకర్-జ్యోత్స్న, హేమచంద్ర, మురళీమోహన్

మనుమడు : జతిన్ మనుమరాలు : మంజూష

# ఇక నేమున్నది? అంతా చీకటి!

'రసిక్'

తమస్ తమస్, అంతా చీకటి!
హింసోన్మాదం, తీవ్రవాదం పరాకాష్ఠ చేరుకొన్నవేళ
ఇక నేమున్నది? అంతా చీకటి!!

• • •

గోముఖవ్యాఘ్రం వయవంచకతో విసరిన
క్రూరమైన పేలుడుగిరి
కోటి విద్యుల్లతా ప్రభలు మెరసి
ప్రజాభర్మనే, ప్రజలు చూస్తుండగానే, ప్రజాస్వామ్య ఎన్నికల్లో
ప్రజల సహకారం అర్థింప వచ్చిన
ఓ మహానాయకుణ్ణి, ఓ విశ్వోత్కర్షాహిని
ఓ శాంతికాముకుణ్ణి, ఓ మేరునగశిఖరంలాంటివాణ్ణి
నామరూపాలు లేకుండా చేశాయి
ప్రక్కలు ప్రక్కలు చేసి, మాడిన ఆ ముక్కల్ని
దిక్కుకొకటిగా పంచిపెట్టాయి!!
అలా పంచబడిన ఆ ముక్కల్లో
దివంగత నాయకమణి "రాజీవ్"ని దేహశకలాలతోపాటు
చేరివున్నాయి, కనగల్గినవారికి కన్పిస్తున్నాయి,
దిక్కుమాలినవారై పోయిన మనదేశం తాలూకు
వర్తమానదైన్యం, భవితవ్యశూన్యం!!

• • •

ఈ దేశమెటు వెళుతోంది!
ఈ హింస ఎన్నాళ్ళు కొనసాగుతుంది?
ఆకాశంనుండి, కంతుని శిరస్సునుండి, హిమాద్రినుండి
అలా అలా అలా పరుగులుతీస్తూ
పాతాళాన్నందుకొన్న "వివేకభ్రష్ట గంగావాలంకష
సంహారము" జ్ఞప్తికి రావడంలేదూ
ఈ మనదేశం పడుతున్నపాట్లు చూస్తూవుంటే!

• • •

ఏళ్ళతరబడి మన దినపత్రికల ముఖపత్రికల్లో
ఏమిటి మనం చూస్తున్నది?
ఒక్కొరాష్ట్రంలో, ఒక్కొపట్నంలో, ఎందరెందరమాయకులు
ఉన్మత్త హింసాతీవ్రవాదుల బలౌతున్నారో, ఆ వివరాలేగదూ —
ఆ ట్రాజెడీకి ఇది పరాకాష్ఠ సన్నివేశంలా భావించవచ్చునా?
లేక, మనదేశపు ట్రాజెడీకి పరాకాష్ఠ సన్నివేశాలేగాని
ఇతర సన్నివేశాలూ, ముగింపూ అసలుండవా!
ఏ మహామేధావిని, ఏ మహాకవిని, ఏ మహర్షిని అడిగేది?

• • •

నలుబదేళ్ళక్రితం "ధీరశాంతుడై"న ఓ మహాత్ముణ్ణి,
ఏడేళ్ళక్రితం "ధీరోదాత్త"యైన ఓ మహితాత్మను,
ఇప్పుడిరీతిగా "ధీరలలితుడై"న ఓ మంజులాత్ముణ్ణి
హింసోన్మాదానికెరజేసి కోల్పోయిన మనదేశం
"ధీర"యా, "అధీర"యా, "ధీరాధీర"యా?

• • •

"ఏమంటున్నారురా"
రవివిగదా ఓదార్చు నీ జాతిని;
ప్రశ్నలు గుప్పించి వారి నుక్కిరిబిక్కిరి చేయకు"
"ప్రశ్నలు గుప్పించడం మానుకోమంటే, మానుకుంటాను;
ఓదార్చడమా, ముందే చెప్పానుగదా!
కటిక చీకటిలో వున్నవాణ్ణి, కన్నులున్న కబోదిని!
'తానవివానినూరక గాని తాననివాడు కడ గుల్లంగి...' అన్నారుగా
రానిద్దాం వదండి శేషయాత్రను. ★



# లోకమే శోకమై...

సి. నారాయణరావు

లోకమే
శోకమై....
పరితపించె నీవేళ
జగమే
స్థాణువై...
స్తంభించె నీవేళ
ఇది
అసురులకు సురలోకం
మానవులకు ఉరితీత
వర్తమాన రాజకీయం
నరహంతల వేదిక
రాజీవుని హత్యోదంతం
రాక్షసజాతికి వేడుక
రక్తసిక్తమైంది ధరిత్రి
రక్కసిమూకల స్వైర విహారంతో!
దిక్కు శల్యమైంది నీతి
మృగజనారణ్య పైశాచికత్వంతో!
విశ్వప్రేమను పంచిపెట్టిన
మానవతామూర్తి
ఏనాటిన్న దశాబ్దపు వేకువకోసం
కలలుకన్న రాజీవుని మూర్తి
ఇక లేదంటే ఎలా నమ్మగలం?
ఎవడుకని దీనేరం
పట్టపగలే ప్రజాస్వామ్యవ్యవస్థపై
'హత్యా'దార ఘోరం
ఇది జాతిభవిగమ్యాన్ని కూల్చే వైనం
నేస్తం —
రాజీవుని భౌతిక నిష్క్రమణం
గుండె గుండెలో ఆయన స్మృతుల
ద్విగుణీకృతం
భావితరాల హృదయాలసైతం
పరిధాని ఆయన అనవరతం

★

**మురళి నరసింహం**

ఎంత ఘోరము! ఎంత క్రూరము!
— కొరవ 8 పేజీలో


## పాత "జమీన్‌రైతు" ఫైళ్లు

**1944 నుండి 1990 వరకు "జమీన్‌రైతు" పాత సంపుటాలు కొన్ని అమ్మబడును. సంవత్సరాన్నిబట్టి సంపుటం ఖరీదు వుంటుంది.**

— మేనేజరు, జ. రై.



## Load King డీజిల్ జనరేటర్స్

పెట్రోలు బంకులకు, రైసుమిల్లులకు, ఫ్యాక్టరీలకు, కోల్డ్‌స్టోరేజ్ షాపులకు, బారులకు, నర్సింగ్ హోములకు
Load King Generators
3 KVA నుండి 25 KVA వరకు
సింగిల్ ఫేస్ మరియు త్రీ ఫేస్‌లో లభించును. 1 సంవత్సరం గ్యారంటీ
కిర్లోస్కర్ ప్రవరిణ డీజల్ జనరేటర్స్
40 KVA నుండి 1000 KVA వరకు లభించును.



డిస్ట్రిబ్యూటర్స్ : ఆంధ్ర మరియు రాయలసీమ ఫోన్ : 28601
MARUTI
మారుతీ ఏజెన్సీస్ & సర్వీసెస్
16/796ఎ, శంకర అగ్రహారం. నెల్లూరు


# సాహితీ తపస్వి చదలవాడ

[అచంచల సాహిత్యసేవ, నిరంతర గాయత్రీ వుపాసన దినచర్యలుగాగలిగిన పుణ్యజీవి 86 నిండు వసంతాలుగడిపి 31 తేది దివంగతులైన సందర్భంలో వారి సాహితీ కృషినిగూర్చిన వ్యాసం ఇది. —సం.]

ఈ శతంలో నెల్లూరునగరంలో వ్రేళ్ళమీద లెక్కపెట్టదగిన మహాపండితుల్లో చదలవాడ జయరామశాస్త్రిగారు ఒకరు. ఈ తరానికి చివరివారుకూడా వీరేనేమో. వీరు విద్వత్కవి వరేణ్యులుగా, సర్వతోముఖ ప్రజ్ఞాశాలిగా, సారస్వత ఉపాసకులుగా, ఉద్దండ పండిత ప్రకాండులుగా గణుతికెక్కారు. శ్రోత్రియవాతావరణంలో పెరిగినా వారి విశాల దృక్పథం అనుశీలించదగింది. ఋషిప్రోక్తమధర్మాలు వీరియందు దాగివున్నాయి. శాస్త్రవైదుష్యంతో ఆధ్యాత్మిక జగత్తును ప్రత్యక్షం చేసుకొన్న దీక్షాలి. తనకల్లే శారదా పీఠంగా, నిరంతర సాహిత్య తపస్వే జీవిత పరమార్థంగా భావించిన మహామనీషి ధారణా శక్తి శాస్త్రిగారికి ఉగ్గుపాలతో వచ్చినవరం. వారి రచనా స్రవంతిలో పురాణాలు, ఇతిహాసాలు, లక్షణగ్రంథాలు, శాస్త్రగ్రంథాలు, కథానికలు విభిన్న స్వరూప స్వభావములై పొంగి పొర్లాయి. ఆ వాగ్దేవీవరివస్యలో శాస్త్రిగారి హృదయపీఠాంతరాలు



కీ. శే. చదలవాడ జయరామశాస్త్రి

స్పందించసాగాయి. నిరంతర గాయత్రీ ఉపాసన, అచంచల సాహిత్యసేవ వీరి దినచర్యలు. అట్టి పుణ్యపురుషులు 31-5-1991 ది నెల్లూరులో దివంగతులైనారు. సహస్రాధిక మాసోపజీవులై 86 వసంతాలజీవితంలో సాహితీక్షేత్రంలో వారు స్పృశించని సాహిత్యమంటూలేదంటే అతిశయోక్తికాదు.

శాస్త్రిగారు గురువుల వద్ద తర్కం, వేదాంత, వ్యాకరణ జ్యోతిష మంత్ర శాస్త్రాలు మరియు నాటకాంత సాహిత్యం అధ్యయనంచేసారు. రాజరాజేశ్వరి ఉపాసకులు. 1925 నుండి 1935 వరకు శ్రీశ్రీశ్రీ కంచిస్వామివారివద్ద శిష్యరికంచేసి ప్రస్థానత్రయం ఉపదేశంపొందారు. 1930 లో మెట్రిక్యులేషను, 1933 లో మద్రాసు యూనివర్సిటీ విద్వాన్ పట్టాపొందారు. 1940-44 సంవత్సరములలో మద్రాసులో తెలుగు పండితులుగా పనిచేసారు. 1944-50లో వి. ఆర్. హైస్కూలులోను, 1950-69 వరకు కస్తూరిదేవి గరల్సు హైస్కూలులోనూ తెలుగు పండితులుగా పనిచేసి పదవీ విరమణ చేసారు. 1958 నుండి శాస్త్రిగారు దేవస్థానము తరఫున తిరుమలలో హిందూమత ఉపన్యాసాలు ఇచ్చేవారు. తంజావూరు, మధురరామేశ్వరాలయాలలో రామాయణం పురాణంగా చెప్పేవారు. ఇన్నివారితో నవరాత్రులలో

— కొరవ 8 పేజీలో

* డాక్టర్ ఉడాలి నరసింహశాస్త్రి *

# పరమశివుడే ప్రత్యక్షమై ఎదుటనిల్చిన పారవశ్యం!

మానససరోవరం. అంటే మా ప్రయాణంలో పవిత్రమైనసరోవరం. మధ్యాహ్నం పన్నెండుగంటలకు మానస సరోవరంలో స్నానం పూజచేయడానికి బయలుదేరాం.

స్నానం మహా ఆహ్లాదకరంగా వుండినది. మాకు తెలిసినట్లు మేము తెచ్చుకున్న కొబ్బరికాయలుకొట్టి, సాంబ్రాణి కడ్డీలు వెలిగించి హారతియిచ్చి పూజచేసినాము.

మేము వెంటతెచ్చుకున్న క్యానులలో మానస సరోవరపు నీరు నింపుకున్నాము. ఇదంతా ముగిసేటప్పటికి సాయంత్రం నాలుగుగంటలయింది. తిరిగి మేము బస చేసేచోటికివచ్చి, అక్కడి కాపలావానికి తిరుగుప్రయాణంలో తీసికొనిపోలేమని చెప్పి నీళ్ళక్యానులను అప్పజెప్పినాము

దేరాము. మా విగరాల్యందరితో కలిసి కాని మా మానస సరోవరయాత్ర విశే

**హిమాలయాల్లో సాహసయాత్ర (5)**

**ఎడిటర్ దశరథరామరెడ్డి**

షాలనాలకిచెప్పి, వారిద్వారా కైలాస పరిక్రమలో వాటిల్లుకొన్న ఇబ్బందుల్ని



మానససరోవరం ఒడ్డున రాత్రి విడిదికి వేసిన టెంట్; దూరంగా కన్పడే రాతి కట్టడం - పాడుపడిన బౌద్ధభిక్షువుల 'గొంపా'

పదిహేడవనాడు కైలాస పరిక్రమ కేసీక్యాంప్ వెళ్ళేందుకు బస్‌లో బయలు దేరాము. మధ్యాహ్నం పన్నెండుగంటలకు బయలుదేరి రెండుగంటలకు దార్చెన్ ఒకరికొకరం తెలుసుకున్నాము వారు వివరించిన విషయాలువిని మా ప్రయాణానికి ఇబ్బందులులేకుండా ఏర్పాటు చేసుకున్నాము. దార్చెన్ విడిదికూడా ధర్మ

మాదిరిగనే వర్ణిశవ్యతో కట్టిన వసతి గృహం. పడుకునే దుప్పట్లు, కప్పుకునే వానికి మంచి రజాయిలు వుండినవి. మా ఆహారపు ఏర్పాట్లు చేసికొనేందుకు రెండు స్టౌలు వుండినవి. మా సహాయంకొరకు ఒక వాచ్‌మెన్, మరొక సహాయకుడూ వుండినాడు.

సాయంత్రం నాలుగుగంటలకు ''రండి -చూడండి'' అనే కేకలు వినిపించాయి. వెళ్ళి చూసేసరికి అత్యంత అద్భుతమూ, మహత్తర సౌందర్య వీనీ మూ అయిన కైలాస శిఖర దర్శనమే అది!

మంచుతో కప్పబడిన కైలాస పర్వతము వెండికిరీటమువలె నేత్రానందదాయకంగా వుండినది.

ఆ శిఖరము లింగాకారంలో దక్షిణ ముఖముకలిగియుండినది. ఒక పెద్ద శివుని ముఖము, త్రినేత్రము, మెడ భుజములు, ఒకచేతి త్రిశూల దండము మెడలో రుద్రాక్షలు ధరించినట్లుగా కనుపించినది. ఏదో ఒక గొప్పశక్తి అచ్చటకూర్చొని తపస్సుచేస్తున్నట్లు తోచినది. అనవనీయ దృశ్యము తిలకించినపుడు ఒడలు రోమాంచితమై పులకించినది. అనిర్వచనీయ పారవశ్యం హృదయమంతటినీ క్రమ్ముకొన్నది.

పొగ మంచు అవరించని సమయంలో మాత్రమే ఆ దివ్యసౌందర్యశిఖరం కనిపించును. తక్కినవేళలో కనిపించదు. మా భాగ్యవశమున ఆ దినము, తర్వాతిదినము కూడా వాతావరణము బాగుండినది. కైలాస పర్వతశిఖరము మాటిమాటికి కనిపించి కనువిందుచేసినది. ఒడ్డి అనువయిన సమయంలో మానస సరోవరంవద్ద జరుపుకున్న విధముగనే ఆ శిఖరాభిముఖముగా కూర్చొని పూజ జరుపుకొన్నాము. ఇదంతా ముగిసేసరికి సాయంత్రం ఏడు గంటలయింది. ఆ తర్వాత భోంచేసి తిని పడుకొన్నాము.

మేము మజిలీచేసిన దార్చెన్ శివశిఖరమునకు దక్షిణభాగములో మధ్యలో వుంటుంది. మరుసటిదినం ప్రయాణంలో మా సామానులను మోసుకరావడానికి ఒక్కొక్కరికి ఒక్కొక్క 'యాక్' చొప్పున ఇవ్వబడ్డాయి. ఇవి సామానులు మోయడానికే తప్ప ఎక్కి ప్రయాణించడానికి పనికిరావు. అయినా మాలో కొందరు నడవలేక వాటిమీదఎక్కి ప్రయాణిస్తే, కొంతదూరం వెళ్ళగానే కింద పడవేసినాయి. మేమున్నచోటినుండి పడమరగా కొంతదూరముపోయి అచ్చటినుండి ఉత్తరం నడిచినాము. అంతవరకు శివముఖ దర్శనం చేయగలిగాము. ఉత్తరం నుండి తూర్పువెళ్లేప్పుడు మేము శివముఖశిఖరమునకు వెనుకభాగాన నడుస్తుండినాము. అప్పుడు శివుని వీపువలె దృశ్యమానమయింది. ఆభాగమునద్దగావుండి అందు లింగా పార్వతి, వినాయకుడు, కుమారస్వామి ఉన్నట్లు ద్యోతకమైనది. ఇది చూడదగ్గ దృశ్యం. మనోఫలకంపైముద్ర వేసే దృశ్యం ప్రయాసాత్మకమైన యాత్రను ఒక చిరస్మరణీయ స్మృతిగా మార్చే దృశ్యం.

శిఖరమునకు పడమటివైపున, ఉత్తరం వైపున మహూదు తీరపండులవలె వున్న ఏటవాలు మమ్మల్ని చూస్తూనే రాళ్ళక్రింద

—తరువాయి 11 పేజీలో

# కలికాలపు స్వార్థాన్ని కళ్లకు కట్టిన కలికాలం

ఆమె నొసటి కుంకుమను ఆమె కుమారుడే బలవంతంగా అరచేతితో తుడిచి వేశాడు. ఆమె భర్త బ్రతికేవున్నాడు. అయినా ఆమె విధవరాలుగా లోకానికి కనిపించాలి. ఎందుకంటే ఆమె భర్త బ్రతికి వున్నా లోకందృష్టిలో తప్పిపోయిన కాలాలో ఆమె పోయామనుకున్నట్టే ఆమెభర్త బ్రతికున్నట్టు తెలిసినా, ఆమె నొసట కుంకుమబొట్టు కనిపించినా దనిపోయినట్టు దూతిపరిచిన అమెభర్త కుదెందిన ఇన్సూరెన్సు డబ్బు, ప్రావిడెంటుఫండు డబ్బు ఆకుటుంబానికి దక్కకుండాపోతాయి. అమె భర్త తర్వాత ఆమె కుమారునికి సంక్రమించిన ఉద్యోగం ఊడిపోతుంది. దురదృష్టవంతుడైన ఆమెభర్త ఉద్యోగంచేస్తున్న రోజుల్లో సుఖాంతు కాశ్వతంగా దూరంగా వున్న ఆ మధ్యతరగతి కుటుంబం, అతని తర్వాత సుఖశాంతులతో చల్లగావుంది. ఇప్పుడు ఆమెభర్త బ్రతికివున్నట్టు బట్టబయలైతే ఈ సౌకర్యాలన్నీ మాయమవుతాయి. అందుకే మృత్యుముఖంవరకు వెళ్ళి తిరిగివచ్చిన అమెభర్త మృత్యువాతబడ్డట్లే మసగున పడివుండాలి. భర్త బ్రతికివున్నా ఆమె విధవరాలుగా కొనసాగాలి. బ్రతికివున్న అమెభర్త శ్రాద్ధం పెడుతున్నా ఆ బాధను ఆమె భరించాలి. ఇది ఆమె కుమారుడి ఆశయం. ఒకవిధంగా ఆజ్ఞ.

ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో రూపొందిన ''కలికాలం'' చిత్రంలో ఒక ముఖ్యమైన సన్నివేశమిది. ఇది కొత్తదనంతో కూడుకున్న అంశం. ఈఅంశం చిత్రానికి మంచిపేరుతెచ్చింది. కథ వింతగానే, అందులో మా కుమారుడే తల్లి నొసటి కుంకుమ తుడిచివెయ్యటం, బ్రతికి అజ్ఞాతంలోవున్న తండ్రిని కుటుంబక్షేమంకోసం దాచిపోవటం సమంజసమని కోరటం, ఎక్కడైనా, ఎప్పుడైనా జరుగుతుందా? ఈ కలికాలంలో, కలికాలపు యువకుల స్వార్థంతో ఇలాంటి అమానుషచర్యలు జరుగుతాయని ఈ చిత్ర కథారచయిత శ్రీదాత్, దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సరైన కారణాలు చూపుతూ రుజువుచేశారు. హిందూసాంప్రదాయానికి


**చిత్ర సమీక్ష**

★

**గ్రిద్దలూరు గోపాలరావు**

విరుద్ధమైన ఈ కథాంశం తరచి తరచి ప్రేక్షకులను శోధిస్తుంది. ఈబాధనుంచి ప్రేక్షకులను కదతేర్చేందుకు చిత్రం చివరన ఒక సమంజసమైన పనిచేశాడు దర్శకుడు. నరరూప రాక్షసుల్లావున్న కొడుకు కూతుళ్ళనుంచి ఆ భార్యాభర్తలను దూరంగా పంపేశాడు. అమె నొసటి కుంకుమ నిలిపాడు. అమెభర్త అమె నొసట తనవేలి రక్తంతో బొట్టుపెట్టాడు. తూరుపు ఎర్రబారినట్టయింది. ఆ ముఖ వర్చస్సు. స్వార్థం, అధికారం, అహంకారం, దౌర్జన్యం, దోపిడీలేని కొత్త సూర్యోదయమైంది

—తరువాయి 11 పేజీలో


सा विद्या या विमुक्तये

**SRI GOPALAKRISHNA**
**ENGLISH MEDIUM SCHOOL**
Ramamurthy Nagar, Nellore.
Phone : 27303

**LKG to V Class**

అడ్మిషన్లు ప్రారంభము 16-5-91 తేది
స్కూలు ప్రారంభము 7-6-91 తేది

**State Syllabus**

ఆయా, రిక్షా సౌకర్యము కలదు.

**GOPALAKRISHNA I.**
Correspondent

# పినాకినీతీరం

(2వ పేజీ తరువాయి)

## పిల్లికేమి తెలుసు!

శ్రీ రామారావు అస్వస్థతనుండి కోలుకొని రాజకీయ వైరాగ్యంలో కమ్యూనిస్టు నాయకులతో కలిసి ప్రయాణించారు. రామారావుగారు ఒక పోస్టర్‌లో సుభాషితం ఇచ్చారు. ప్రముఖ చిత్రకారుడు శ్రీ బాపు ప్రసారం. ఓ కారు, పని లేని పత్రికా రచయిత గిరి ప్రసాద్. ఏ. నాగేశ్వరరావుగారిని చూపుతూ పడవలాంటి సైకిలు తొక్కుతూ వెళుతున్న బొమ్మను దినపత్రికలో చూసి వీళ్ళకు చేసేదేముంది అనిపించింది. ఎక్కడి కమ్యూనిస్టు పార్టీ, ఎక్కడి తెలుగుదేశం? నందమూరి తారకరామారావు ప్రపంచ నాయకుడెక్కడ. రామారావుగారెక్కడ?

కమ్యూనిస్టులకు ఒక సిద్ధాంతముంది; ఒక విధానముంది; ఒక నీతి నియమముంది; పోరాట ప్రాతిపదిక వుంది; అన్నిటికీమించి ఒక పైన సామాన్య ప్రజల సేవాదృక్పథం వుంది. రామారావుగారిలో వీటిలో ఒక్క లక్షణమైనా వుందా? అటువంటి వ్యక్తికి పూర్తిగా నిలవటం దిగజారుడు కాక మరేమిటి? అందువల్లనే వ్యక్తి కీర్తి లేక, రామారావు వంటి వ్యక్తుల గ్లామర్ ఆధారంగా రెండు సీట్లు సంపాదించుకునే అవకాశవాద కమ్యూనిస్టు పార్టీలుగా ప్రజల్లో విలువలేకుండా చేసుకున్నాయి; పుట్టగతులు లేకుండాపోయాయి. గెలిచినా ఓడినా, సీట్లువచ్చినా రాకపోయినా తమకాళ్ళమీద నిలబడాలి. తమ వ్యక్తిత్వాన్ని తాము కాపాడుకొనివుంటే వాటికి గౌరవమూ వుండేది; వారిమాటకు విలువవుండేది, వాటిబలమూ పెరిగివుండేది. అన్నీ వదిలేసిన కమ్యూనిస్టు పార్టీలు మర్గతిపట్టిపోయాయి!

రాజీవ్ హత్యానంతరమైనా, బి జె పి ప్రాబల్యాన్ని ఎదుర్కొనడానికైనా వామపక్షాలుగా పిలువబడే ఇటువంటి పార్టీలలో పునరాలోచన రావాలి. అవి తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకోకుంటే క్రమంగా నామరూపాలు లేకుండా పోతాయి!

ఎన్

## అవినీతి

(6వ పేజీ తరువాయి)

ఈ కార్యకర్తలవల్ల, అధికారులు గ్రామాల్లో తిరిగి అంగన్‌వాడీలను పర్యవేక్షించలేక పోతున్నట్లున్నారు. కార్యకర్తలను అదుపులో పెట్టలేకపోతున్నట్లున్నారు. ఫలితంగా, ముప్పాతికభాగం అంగన్‌వాడీలు కాగితాలమీద మాత్రమే పనిచేస్తున్నాయి.

వెంకటగిరి ఏరియాలో అమలు జరుగుతున్న అనియత విద్యాకేంద్రాల పరిస్థితి ఇంతే అధ్వాన్నంగావుంది. ఈ కేంద్రాల కార్యకర్తలకు ఇచ్చేది రు 105 లు జీతం. అందులో ప్రతినెలా రు 10 లు పట్టుకొంటున్నారట పాఠశాలలు కేంద్రాలు కూడా పనిచేయడంలేదని కార్యకర్తలే చెపుతున్నారు.

కలెక్టర్‌గారు ఒకసారి జిల్లాలో అమలు జరుగుతున్న ఈ రెండు పథకాలపైన సమగ్ర పర్యవేక్షణ జరిపించి, అధికారులను దారిలో పెట్టడం అవసరం.

## అసమ్మతి కుంపటి

(మొదటిపేజీ తరువాయి)

సందేహంలోపడింది. అవసరమైతే ఢిల్లీ నాయకులను కాదని నాయకత్వం ఢిల్లీ లేదు. ముఖ్యమంత్రుల వ్యక్తిత్వంపైన, వ్యక్తిగత బలంపైన, సమర్థతపైన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు పడటం జరుగుతుంటుంది. ఢిల్లీలో మద్దతు రాష్ట్రంలో ఎమ్మెల్యేలను అదుపుచేసేరోజులు గతించిపోయాయి. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి శ్రీ జనార్ధనరెడ్డి బహుమెలకువగా వ్యవహరించవలసి వుంటుంది. ఎన్నికలలో కాంగ్రెస్ గెల్చి, అధికారంలోకి రాగలిగే మెజారిటీ సంపాదిస్తే, దక్షిణాది ముఖ్యమంత్రిగా ఆయన ఎంతో కీలకపాత్ర వహించాల్సివుంటుంది. ప్రధాని పదవికి పోటీలోవున్న శరద్‌పవార్, ఎన్. డి. తివారి, అర్జునసింగ్‌లు ముగ్గురితో వ్యక్తిగత సంబంధాలు, సాన్నిహిత్యం వుండడం జనార్ధనరెడ్డిని ఇరకాటంలో పెట్టే సమస్య.

ఎన్ టి రామారావు నడిపిన నిరాహార దీక్ష నాటకాన్ని సమర్థవంతంగా త్రిప్పికొట్టిన ముఖ్యమంత్రి, పార్టీలో తలెత్తుతున్న అసమ్మతిని సైతం ప్రతిఘటించగలడని ఆశిద్దాం! ★

## సింహపురి

(5 పేజీ తరువాయి)

మడుగుగామారిపోతున్నది. బి టెక్ లు, ఎంటెక్ లు చదివి, వేలకువేలు జీతాలు తీసుకొనే ఆర్ అండ్ బి ఇంజనీర్ల అసమర్థ నిర్వాకమిది. అడ్డగోల్ ఒక అండర్ బ్రిడ్జిని సక్రమంగా నిర్మించలేని ఈ ప్రబుద్ధులకు ఈ ఉద్యోగాలెందుకో? ఈ దుస్థితిని ఎవరు అర్థంచేసుకొంటారు?

ఈ తీవర్ కాంట్రాక్టర్లను సంప్రదించకుండా ప్రభుత్వ స్థాయిలో వుండి ప్రణాళిక వ్యవస్థ పనిచేసినట్టుగా సుఖమయమైన టూర్స్ లో వాహనాలు, వంటగదులలో కలిసిపోయే విధంగా వుండటం రోడ్లు కల్పనే వ్యవస్థను మరిచిపోయిన ఇంజనీర్ల నిర్వాకం, కొత్త రోడ్లు వేసేటప్పుడు కనీస స్థాయి ప్రమాణాలు పాటించకపోవడం వల్ల జరిగిన అనర్థమే ఈ విధంగా ఇప్పటికైనా రోడ్ల తీర్పు తగినట్లుగా డ్రైన్లు కట్టడం, కల్వర్టులు నిర్మించడం, వాననీళ్ళను సక్రమంగా కాలువలలో కలిసిపోయేట్లుగా ఏర్పాటు చేయకుంటే, వానాకాలంలో నెల్లూరు వీధులు నానాయాతనలు పడవలసివస్తుంది.

## మోచర్ల జయంతి

స్వర్గీయ మోచర్ల రామకృష్ణయ్య 87 జయంతిసభ 30 నేటి సాయంత్రం టౌన్ హాల్ రీడింగ్ రూంలో, వర్ధమాన సమాజ ఆధ్వర్యాన జరిగింది. శ్రీ ఇలపావులూరి కామేశ్వరరావుగారు, రామకృష్ణయ్య కవిత్వంలోని మాధుర్యాన్ని శ్రోతలకు చవి చూపించారు. 'అమర గౌరవం', 'అమృత కలశం' అనే రెండు గ్రంథాలను పరామర్శించారు శ్రీ కామేశ్వరరావు. ఆయన్ను అడిటర్ శ్రీ దుగ్గిరెడ్డి రమణయ్య దుశ్శాలువాతోను స్మారక నిధితోను సన్మానించారు. శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి సభా సూచకముగా స్వాగత వందనాలాచరించారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సభకు సభికుడుగా హాజరై, ఆసాంతం ఉపన్యాసాలు విన్నారు.

## హైదరాబాదుకు కొత్తరైలు

తిరుపతినుంచి నెల్లూరు మీదుగా సికింద్రాబాదుకు నడిచే కొత్తరైలు ఒకదానిని జూలై 2 తేదినుంచి ప్రవేశపెడుతున్నారు. ఇందులో నెల్లూరు ప్రయాణీకులకు 4 ఏ. సి. బర్తులు, 3 రు ఫస్ట్‌క్లాసు బర్తులు, 84 సెకండ్ బర్తులు కేటాయిస్తున్నారు.

హైదరాబాద్ వెళ్ళే నెల్లూరు ప్రజలకు ఈ రైలు ఎంత సౌకర్యమో చూడాలి!

## స్వామిదాసు కాలేజికి ఆనం వెంకటరెడ్డి విరాళం

బాలాజీనగర్‌లో సర్వాంగసుందరంగా కట్టిన భవనంలో రెండు ఇంగ్లీషు మీడియం స్కూళ్లు నడుపుతూ, పిల్లలు తక్కువైనా ఫీజులుమాత్రం పూర్తిగా వసూలు చేస్తున్న విద్యాభిమాని శ్రీ పి. స్వామిదాస్, ఇప్పుడదే ప్రాంగణంలో కాలేజీగా ఒక జూనియర్ కాలేజి ప్రారంభిస్తున్నారు. నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ ఆనం వెంకటరెడ్డి ఈ స్కూలుకు 25 వేల రూపాయల విరాళం ప్రకటించారు.

స్వామిదాస్ గారికి విరాళం అవసరం వుందా?

## ఉచిత ఉపనయనాలు

నెల్లూరు బ్రాహ్మణసంఘం ఇటీవల ఉస్మాన్‌సాహెబ్‌పేటలో 60 మంది పేద బ్రాహ్మణ పిల్లలకు ఉచిత ఉపనయనాలు నిర్వహించింది. శ్రీ మాచవోలు రాజశేఖరం ఈ పుణ్యకార్యం జరిపించారు. అదే సందర్భంలో బ్రహ్మశ్రీ శ్రీ విశ్వనాథ శ్రౌతులుగారిని సత్కరించారు. ★


## బిల్డింగ్ బాడుగకు

నెల్లూరు, కొండాయపాలెం రోడ్ స్టీల్ ఫ్యాక్టరీ దగ్గర కొత్త బిల్డింగ్ 3 బెడ్ రూమ్స్ అటాచ్డ్ బాత్‌రూమ్స్, టెలిఫోన్, కార్‌పార్కింగ్ సౌకర్యంతో బాడుగకు ఇవ్వబడును.

.: విచారించుడు :.

అబ్దుల్ ఖాదర్

ఫోన్ : 28407.

విద్యారంగంలో 15 సం॥ అనుభవం గడించినవారిచే స్థాపించబడిన సంస్థ.

# వేదవ్యాస పబ్లిక్ స్కూల్

లీలామహల్ రోడ్డు, నెల్లూరు-3.

**C.B.S.E-SYLLABUS** ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం

1. **L. K. G., U. K. G; I నుండి VIII** వరకు ఇంగ్లీషు మీడియం
2. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియం

అతితక్కువ ఫీజుకు హాస్టలు వసతి.

7, 10వ తరగతులకు ప్రత్యేక శిక్షణ

ఉచిత కంప్యూటర్ విద్య

కరస్పాండెంట్ : **M. V. RAMESHBABU**

మేనేజింగ్ ట్రస్టీ : **A. P. BALAJI**

ప్రిన్సిపాల్ : బి. వి. రామమూర్తి, MA, MEd

Retd. D.E.O.


డా॥ ఆనందకన్నన్ M.S.
కంటివైద్య నిపుణులు (సివిల్ సర్జన్)
ప్రభుత్వ కంటి వైద్యశాల

డా॥ ఆర్. రాజప్పన్ M.S.
సివిల్ సర్జన్
ప్రభుత్వ కంటి వైద్యశాల
మద్రాసు

డా॥ కె. అశోకన్ M.S.
అసిస్టెంట్ సివిల్ సర్జన్
ప్రభుత్వ కంటి వైద్యశాల
మద్రాసు

డా॥ డి. ఆదిశేషారెడ్డి
M.B.B.S., D.A., (LONDON)
విజయా హాస్పిటల్
మద్రాసు

డా॥ ఆనం సహజానందరెడ్డి M. B, B. S., D. O.
కంటి వైద్య నిపుణులు - పొగతోట కస్తూరిదేవినగర్, నెల్లూరు
శ్రీ నేత్రదేవి కంటి వైద్యశాలకు



అధునాతన విదేశీ పరికరాలతో, కంప్యూటర్ పరీక్షా సౌకర్యంతో
2.6.91న ప్రారంభించిన సందర్భంలో శుభవిజయాభినందనలు
ప్రతి బేస్తవారం పేదలకు ఉచితంగా వైద్యం చేయదలచిన
ఆ ఆదర్శాభిప్రాయానికి సాదరాదరాభినందనలు.

డా॥ ఎ. ఎస్. రెడ్డి M.S.
కావలి,
నెల్లూరు.

డా॥ వై. సంజీవరావు
ENT స్పెషలిస్ట్
ప్రభుత్వ వైద్యశాల నెల్లూరు

డా॥ జి. పి. రెడ్డి
స్కిన్ స్పెషలిస్టు
పొగతోట
నెల్లూరు

ఆనం సంజీవరెడ్డి
డి. సి. సి. అధ్యక్షులు
జిల్లా కాంగ్రెస్ కమిటి
నెల్లూరు.

NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS

# NCS రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

రోహిణినగర్ (ముత్తుకూరు రోడ్డు), నెల్లూరు_3 (ఆం.ప్ర.) ☎ 23538, 26648

(గత 8 సంవత్సరములుగా తల్లిదండ్రుల విశ్వాసము చూరగొన్న నెల్లూరు సెంట్రల్ స్కూల్
మేనేజిమెంటువారిచే నిర్వహించబడు సంస్థ)

## ఇంటర్ సైన్సెస్ మాత్రమే

అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఇంటర్ బోధన, ఎంసెట్ శిక్షణ ఇవ్వబడును.

గ్రూపులు : యం.పి.సి. మరియు బై.పి.సి. మీడియం : ఇంగ్లీషు మరియు తెలుగు

బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.

నెల్లూరు పట్టణములో నివశించు విద్యార్థులకు సెమి-రెసిడెన్షియల్ (డే స్కాలర్లకు ప్రవేశము)
వసతి కలదు. బస్సు సౌకర్యము బాలికలకు మాత్రమే

## 1991-92 సం॥ జూనియర్ ఇంటర్‌నందు చేరగోరు విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

పూర్తి వివరములకొరకు పై అడ్రసులోకాని లేక NCS ఆఫీసు, గాంధీనగర్.
(కో-ఆపరేటివ్ బ్యాంకు వెనుక), నెల్లూరు-1లోకాని సంప్రదించండి.

K. S. RAO
CORRESPONDENT